జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం 18 జూన్ 2026 ◆ పేజీలు : 5





## డయోరియా నిర్మూలన,పల్స్ పోలియో,ఎన్ డీ డీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి)** జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టే డయోరియా నిర్మూలన, పల్స్ పోలియో, ఎన్ డీ డీ కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ వైద్య బృందం ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మూడు కార్యక్రమాలు స్టాఫ్ డయేరియా, పల్స్ పోలియో

మిగతా 2 లో...



## రోడ్డును వెంటనే పూర్తి చేయాలనీ
# రాస్తారోకో





- ఎమ్మెల్యే హామీతో రాస్తారోకో విరమించిన మాస్ లైన్ నాయకత్వం
- సీపీఐ(ఎమ్ ఎల్)మాస్ లైన్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి)** అప్పక్ పల్లి కోటకొండ కోయిల్ కొండ అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట అంబేద్కర్ చౌక్ లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అధ్యక్షత వహించగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి రోడ్డు పెండింగ్లో ఉన్నది ఆ ప్రాంతంలో వివిధ గ్రామాలకు వెళ్లే వాహనాఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో చుట్టుపక్కల గ్రామాలలోని రైతులు, మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. సమయానికి సరైన

మిగతా 2 లో...

## మహిళ సమైక్య బస్సుకు మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీకారం

- బస్సు నడిపి మహిళలలో ఉత్సాహం నింపిన మంత్రి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మహిళా సంఘాల సాధికారతకు ప్రతికగా ఏర్పాటుచేసిన మహిళా సమైక్య బస్సును రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి, ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రికి పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలుకుతూ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఈ బస్సు ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షణగా మంత్రి జూపల్లి కృష్ణారావు కొద్దిసేపు స్వయంగా బస్సును నడిపి అక్కడికి వచ్చిన మహిళలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మంత్రి బస్సు నడిపిన దృశ్యాలు అందర్నీ ఆకట్టుకోగా మహిళా సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అండగా నిలిచిందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే
# పేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



**తెల్కపల్లి : 17 జూన్ (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఇళ్ళు లేని పేదల సొంతిటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు,నాగర్ కర్నూల్ మండల తూడుకుర్తి గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదల సొంతింటికల సాకారమవుతుందన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు

మిగతా 2 లో...

## మిడ్జిల్‌ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

- శాఖల వారీగా అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** మిడ్జిల్ మండల సమగ్రాభివృద్ధికి అవసరమైన పనులపై శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటి అమలుకు సమయ బద్ధ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, విద్య, వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి ప్రతిపాదనలను వివరించారు. ప్రతిపాదిత పనులకు అవసరమైన భూముల లభ్యత, సాధ్యాసాధ్యాలపై చర్చించారు. కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ

మిగతా 2 లో...

## మిడ్జిల్‌ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి...)

మండలంలోని 24 గ్రామాల్లో చెక్‌డ్యాంలు, వంతెనలు, రహదారులు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రస్తుత, కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. మిడ్జిల్ మండల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మిడ్జిల్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను కోరారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రతిపాదిత సోలార్ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని మిడ్జిల్ తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మిడ్జిల్ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారని, అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాత పాఠశాల భవనాల మరమ్మతులు, కొత్త పాఠశాలల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వంతెనలు, చెక్‌డ్యాంలకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా బైరంపల్లి, వెలుగోముల, వల్లభరావుపల్లి, సింగందొడ్డి, నెక్కొండ, లింగంపల్లి గ్రామాల్లో వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. బైరంపల్లి, వడియాల గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం, రాణిపేట–సింగందొడ్డి మిడ్జిల్–వెలుగోముల మధ్య బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన ఇతర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మిడ్జిల్ కేంద్రంలో ప్రతిపాదిత విగ్రహం, పార్కు ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే కోరగా, సబ్‌స్టేషన్ ప్రాంతంలో భూమి అందుబాటులో ఉందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, గిడ్డంగి, మినీ స్టేడియం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అన్ని అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించి, అంచనా వ్యయాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మిడ్జిల్ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ప్రొబేషనరీ కలెక్టర్ సాయి శివాని, ఆర్‌డీఓ నవీన్, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సంధ్య, మిడ్జిల్ తహసీల్దార్, ఎంపీడీఓతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సాకారం





(మొదటి పేజీ తరువాయి...)

నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థులు ప్రకృతిని కాపాడే బాధ్యతను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న డిపిటి వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించి ప్రతి గ్రామంలో చిన్నారులకు పూర్తి స్థాయిలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బీరప్ప పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతిని రక్షించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, తెలకపల్లి, తూడకుర్తి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డును వెంటనే పూర్తి చేయాలనీ రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి...)

వైద్యం అందకపోవడం మూలంగా రోడ్డు మీదనే ప్రసవాలు జరిగిన చరిత్ర ఉన్నది. పాసింజర్ ఆటోలు బోల్తా పడిన సందర్భం ఉన్నది. ద్విచక్ర వాహన దారులు ఆసుపత్రిపాలయ్యారు నడుము కాళ్ళు చేతులు విరిగిన చరిత్ర ఉన్నది అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తీ చేయలేదు. అధికారం లోకి వచ్చి మూడు యేళ్లు కావొస్తున్న కూడ కాంగ్రెస్ చేయడం లేదు ఇందుకు ప్రభుత్వాలు సిగ్గుపడాలి అన్నారు. అన్నీ మా నుండి వస్తున్నాయి, కేంద్రం నుండి అని బిజెపి నాయకత్వం పదేపదే మాట్లాడుతుంటారు. ఈ ప్రాంత ఎంపీ డీకే అరుణ గారైన కల్పించుకోవాలి. కేంద్ర నిధుల నుండైనా రోడ్డుని పూర్తి చేయాలి. ఎన్ని కలప్పుడు ప్రగల్భాలు పలికిన ఈ నాయకులు తరువాత మర్చిపోతారాన్నారు. ఈ రొడ్డుకోసం గత నాలుగు ఏళ్లుగా ఆందోళనలు చేస్తున్నా కూడ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం చలించడం లేదన్నారు. అధికారులు నాయకులు ఒకరిపై ఒకరు బొంకుతూ సమయం దాటవేస్తున్నారు అన్నారు. పనులు చేద్దాం అని ఎవరైనా ముందుకు వాస్తే ముడుపులకోసం వేధిస్తున్నారు అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి వెంటనే పూర్తి చేయాలనీ లేనిచో ప్రజాగ్రహానికి గురికావలసి వస్తుందనీ హెచ్చరించారు.





### ♦ పోలీసుల అత్యుత్సాహం

శాంతియుతంగా కార్యక్రమం చేస్తున్న నాయకులను అరెస్టు చేసే ప్రయత్నం చేశారు పార్టీ కార్యకర్తలు ప్రజలు ప్రతిఘటించడంతో అరెస్టులు విరమించుకున్నారు. అయినప్పటికీ దాదాపు 50 మందిని అరెస్టు చేసి దామర్ గిద్ద పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదే రోజు సాయంత్రం వదిలిపెట్టారు.

### ♦ అధికారులు హామీ

రాస్తారోకో దగ్గరకి స్థానిక తహశీల్దార్ గారు వచ్చి మీ డిమాండ్ ను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రజలు దీనిని అంగీకరించలేదు. తాసిల్దార్ చేతిలో ఏమీ లేదు, ఇది రాజకీయ నిర్ణయం ఎమ్మెల్యే హామీ ఇస్తేనే రోడ్డు పని పూర్తవుతుంది అని ఎర్రటి ఎండలో రోడ్డుపై ప్రజలు కూర్చున్నారు. దీంతో పోలీసులు ఎమ్మెల్యే ను ఆశ్రయించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో గుంతల రోడ్డును మొరంతో వాహన రాకపోకలు సజావుగా సాగడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. అదే రకంగా పెండింగ్ ఉన్న రోడ్డును వెంటనే రెండు వరుసల బీటీ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఫోన్ లో వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి ద్వారా ఆందోళన చేస్తున్న ప్రజలకు ఫోన్ లో వినిపించారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హామీతో మాస్ లైన్ నాయకత్వం రాస్తారోకో విరమించడం జరిగింది.

ఈ కార్యమంలో పార్టీ జిల్లా నాయకులు సలీం, బోయిన్ పల్లి రాము, జయ, యాదగిరి, బి . నరసింహ , కొండ నర్సింలు, డివిజన్ నాయకులు హజిమలంగ్, ఎదురింటి నరసిహ, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు సరళ, సునీత, టౌన్ కార్యదర్శి నారాయణ , టౌన్ నాయకులు సాదిక్, వార్డు మెంబర్స్ రఫీ, లక్ష్మీ దస్తమ్మ, ఎంఎల్ పార్టీ నాయకులు వెంకటరములు, నీలి దామోదర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సాబేర్, చుక్క కేశవులు, నయుం, ఎల్లప్ప , బొమ్మనుపాడు మల్లేష్, ఎదురింటి రాములు, ఎంఎల్ పార్టీ డివిజన్ నాయకులు సాయికుమార్, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ ,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, రాజు, ఆటో యూనియన్ నాయకులు దుంపలగిద్ద మల్లేష్, ఎంఎల్ పార్టీ టౌన్ నాయకులు నజీర్, పృథ్వీరాజ్, బాయ్ కాడి రాజు, బోడెముల రాజు, ఇస్మాయిల్, అప్పిరెడ్డిపల్లి సాయిలు, శ్రీకాంత్, అభంగాపూర్ రాము, మంగలి సుభాష్, బండ గుండ రవి, తదితర ప్రజా సంఘాల నాయకులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రాస్తారోకోను జయప్రదం చేశారు.

## నేడే బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక -జిల్లా అభివృద్ధి అధికారి ఉమాపతి



**నాగర్ కర్నూల్ : జూన్ 17 (ప్రజా జ్యోతి)** నాగర్కర్నూల్ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో 1వ, తరగతి నుంచి 5వ, తరగతిలో ప్రవేశానికి ఈ నెల 18న, లక్కీ డిప్ ద్వారా ఎంపికలు జరుగుతాయని జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా లక్కీ డ్రా తీస్తామని ఉ: 10గంటలకు కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ భవనంలో దరఖాస్తు దారుల సమక్షంలో లక్కి డ్రా జరుగుతుంన్నారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- -గోడపత్రిక ఆవిష్కరణలో ధర్మరాజు



**నాగర్ కర్నూల్ : జూన్ 17(ప్రజా జ్యోతి)** నగర్ కర్నూల్ పట్టణంలోని అంబెడ్కర్ కూడలిలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్సిటీ జాక్ చైర్మన్ రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ గత బి.ఆర్.యస్ ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ తో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ పోలె భాస్కర్, జిల్లా అధ్యక్షుడు చేరుక గంగాధర్, విద్యార్థులు జేఏసీ చైర్మన్ నరేందర్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు అన్వర్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డయోరియా నిర్మూలన, పల్స్ పోలియో, ఎన్ డీ డీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఎన్ డీ డీ గురించి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిరాం క్లుప్తంగా వివరించారు. అందులో మొదటిది స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే పిల్లలు వాంతులు విరేచనాలతో అస్వస్థత కు గురవుతారో ఆ పిల్లలకు జింకు, ఓఆర్ఎస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రెండవ పల్స్ పోలియో, కార్యక్రమం జూన్ 28 నుండి జూన్ 30 వరకు జరుగుతుందనీ, ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ రెండు చుక్కల పల్స్ పోలియో డోసులు వేయడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో మొత్తం 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 53667 ఉన్నారనీ , వారందరికీ 72000 వ్యాక్సిన్ దోసులు మన జిల్లాకు రావడం జరిగిందనీ తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం జూన్ 28 రోజున బూతు లెవల్ లో పిల్లలకు దోసులు వేయడం జరుగుతుందనీ, 29, 30 తేదీలలో ఎవరైతే మిస్సయిన పిల్లలు ఉంటారో వారికి ఇంటింటికి తిరిగి వేయడం జరుగుతుందని ప్రోగ్రామ్ అధికారి తెలిపారు. మూడవ కార్యక్రమం ఎన్ డి డి ప్రోగ్రాం నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమంలో 01 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందనీ, ఒక సంవత్సరం పూర్తి చేసుకుని రెండవ సంవత్సరం నుండి మూడు సంవత్సరాల పిల్లలందరికీ సగం టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందనీ, మూడు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వారికి పూర్తి టాబ్లెట్ వేయడం జరుగుతుందని ప్రోగ్రాం అధికారి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మూడు కార్యక్రమాలకు లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు పూర్తిగా సహకరించాలని సూచించారు. అలాగే ప్రతి 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పల్స్ పోలియో వ్యాక్సిన్ అందేటట్లు ఎవరు మిస్ కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పల్స్ పోలియో వేసే బూతులలో ఓఆర్ఎస్ కార్నర్స్ ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ , ప్రోగ్రామ్ అధికారి సత్య ప్రకాష్, డిపిఓ బిక్షపతి , ప్రిన్సిపాల్ జిఎంసి, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుదర్శన్ రావు, రెడ్డి ప్రెసిడెంట్ ఆఫ్ ప్రైవేట్ స్కూల్స్ సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు రాక ఇబ్బంది పడుతున్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

- ప్రభుత్వం నిధులు విడుదలలో జాప్యం
- రెండు నెలలు కావస్తున్న 108సిబ్బందికి వేతనాలు కరువు
- ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి- 108 ఉద్యోగులు




**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో ఆపదలో ప్రతి ఒక్కరికి మొదట గుర్తొచ్చే 108 వాహనం అలాంటి వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకే ఆపద కాలం వచ్చింది.కాల్ చేసిన 15 నిమిషాల లో పల సంఘటన స్థలానికి చేరుకొని ఎంతోమందికి వైద్య సహాయాన్ని అందిస్తూ ఆపద్బాంధవులుగా 108 సిబ్బందికి పేరు ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్లు మొత్తం 71 ఉన్నాయి.

> ››› దాదాపుగా 300 మంది వరకు సిబ్బంది ఉన్నారు

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 ఉద్యోగులకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో తమ పిల్లలకు స్కూల్ ఫీజు లు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ కూడా డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని పలు ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారు.గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వలన సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం కష్టంగా ఉంది. ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకపోయినా సర్వీస్ లకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్య సేవలను అందిస్తున్నారుఇటు ప్రభుత్వం సకాలంలో 108 కు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పలు వాహనాల్లో పనిచేసే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.ఒకవేళ ఇలాగే కంటిన్యూ అవుతే సిబ్బంది మొదట నిరసనతో తమ ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇకనైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నారు.

ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

- రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి)** ఈ నెల 20వ తేదీ శనివారం రోజు నారాయణపేట, కోస్గి , మక్తల్ కోర్టులలో నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను బాధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. రాజీయే రాజమార్గం అని పేర్కొంటూ, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

- నూతన డీసీసీ కమిటీని ప్రకటించిన డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి.
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి మచ్చ

**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి)**నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించారు.ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మంత్రి వాకిటి.శ్రీహరి,ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు ఎ. తిరుపతి రెడ్డి,కుంభం.శివకుమార్ రెడ్డిల సూచనల మేరకు జిల్లాలో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళలు,బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ కమిటీని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆరుగురు జిల్లా ఉపాధ్యక్షులు,పన్నెండు మంది ప్రధాన కార్యదర్శులు, ఇరువై మంది కార్యదర్శులు,ఓ కోశాధికారి,ముగ్గురు అధికార ప్రతినిధులు, ఏడుగురు జిల్లా కార్యవర్గ సభ్యులుగా మొత్తం నలభై తొమ్మిది మంది సభ్యులతో కూడిన జిల్లా కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఇందులో ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు,అధికార ప్రతినిధులు మరియు వివిధ విభాగాల బాధ్యులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే కమిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు.రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశంపై స్పందించిన ఆయన, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపు ధోరణితో బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష స్వరాలను అణిచివేసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈనెల 24వ తేదీనుండి జరిగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించా రు. ఓటరు జాబితాల్లో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని అన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్. సలీం, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు కృష్ణయ్య, నారాయణపేట మండల అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కె.శంకర్, పల్ల అనిల్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతకు ప్రాధాన్యత.. ట్రాఫిక్ సమస్యల నివారణకు సమన్వయ చర్యలు









**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి)** పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిశీలించిన ఆర్టీఏ, మున్సిపల్, ట్రాఫిక్ అధికారులునారాయణపేట జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాంతంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం మరియు ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఆర్టీఏ మేంబర్ సోషల్ రాజేష్, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య సంయుక్తంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ, పాత బస్టాండ్ ప్రాంతం, అధిక ట్రాఫిక్ రద్దీ ఉన్న కూడళ్లు, ప్రధాన రహదారులను అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి ట్రాఫిక్‌కు ఆటంకంగా మారుతున్న సమస్యలను గుర్తించారు. రహదారులపైకి తమ వ్యాపారాలను విస్తరించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న చిన్న వ్యాపారులు, దుకాణదారులను అధికారులు హెచ్చరించి, రహదారులపై ఆక్రమణలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు.పాత బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, రోడ్డు భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్, రోడ్ మార్కింగ్‌లు (స్ట్రీక్ లైన్లు) ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు. మున్సిపల్ శాఖ మరియు ఆర్ & బి శాఖల సమన్వయంతో అవసరమైన చోట రోడ్డు భద్రతా గుర్తులు, మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.అలాగే పట్టణంలో వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించి పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై కూడా అధికారులు చర్చించారు. అక్రమ పార్కింగ్ కారణంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.నారాయణపేట పట్టణాన్ని మరింత సురక్షితంగా, ట్రాఫిక్ రద్దీ లేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయానికి అదనపు మౌలిక వసతులు

- మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన





**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ అదనపు మౌలిక వసతుల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా విద్యాలయాన్ని సందర్శించిన మంత్రి విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి సమస్యల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పై ప్రత్యేకంగా ఆరా తీసిన మంత్రి ఆహారం పరిశుభ్రంగా నాణ్యతగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఘనంగా పెరిగాయని పేర్కొన్న మంత్రి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు ఉపాధ్యాయులు నాయకులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు గుర్తింపుగా బచ్చు రామ్‌కు కీలక పదవి

- ఆర్యవైశ్య మహాసభలో బచ్చు రామ్‌కు రాష్ట్ర స్థాయి బాధ్యతలు
- తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బచ్చు రామ్ నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బచ్చు రామ్‌ను ఘనంగా సన్మానించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి, ప్రజాసేవలో బచ్చు రామ్ చేసిన సేవలను వారు కొనియాడారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల కోసం ఉచిత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయడం, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసి సమస్య పరిష్కారానికి సహకరించడం అభినందనీయమన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించి, పథకాలను అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా బచ్చు రామ్ గుర్తింపు పొందారని, ఆయన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు కూడా లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజాసేవతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు మండల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

- ఐదేళ్లలోపు పిల్లల్లో డయేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) కుమ్మరివాడను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు బుధవారం సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో సమావేశమైన ఆయన "స్టాప్ డయేరియా" కార్యక్రమాన్ని ప్రారంభించారు. డయేరియా నివారణకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా బారిన పడకుండా అన్ని నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యకరమైన అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. యూపీహెచ్‌సీ పరిధిలోని ప్రజల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బాధ్యత ఆరోగ్య సిబ్బందిపైనే ఉంటుందని పేర్కొంటూ, సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్. శైలజ, డా. శివకాంత్, డా. పులి విద్య, యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా. తస్లీమా ఫర్హాత్, డీపీఓ సీతారాం గౌడ్, డా. ప్రవీణ్ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సవారమ్మ అవ్వ జాతరలో పాల్గొన్న బాసు హనుమంతు నాయుడు





**ధరూర్ జూన్ 17(ప్రజా జ్యోతి):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని డ్యాగదొడ్డి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సవారమ్మ అవ్వ జాతర మహోత్సవంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి,తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.జాతరకు విచ్చేసిన బాసు హనుమంతు నాయుడిని గ్రామ పార్టీ నాయకులు,యువజన సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆయ న మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ సవారమ్మ అవ్వ జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని,ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారని పే ర్కొన్నారు.జాతర సందర్భంగా గ్రా మంలో పండుగ వాతావరణం నెలకొనడం ఆనందదాయకమన్నారు.గ్రామదేవత సవారమ్మ అవ్వ ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాల ని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహా రెడ్డి,నవీన్,నరేష్,సవరన్న,అంజి,తిమ్మప్ప, రజిని బాబు, హనుమంతు, రవి,నరసింహులు,వెంకటేష్,ప్రవీణ్, కృష్ణ,మోహన్,భీమేష్, ఆంజనేయులు, జ మ న్న, గోవిందు, ర మేష్, సిద్దు తదితర గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువజన సభ్యులు పాల్గొన్నారు.

## మద్దూర్‌లో బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ



**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్ 17:** తెలంగాణ ప్రభుత్వం జూన్ 25 నుంచి చేపట్టనున్న ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) కు బుధవారం ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు, ఓటరు వివరాల ధృవీకరణ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షకులు సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల తహసీల్దార్ మాట్లాడుతూ, ఓటరు జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, ప్రతి బీఎల్ఓ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ప్రత్యేక శిక్షకులు మరియు మండలంలోని అన్ని గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి:టీవీవీయూ



**మల్దకల్ జూన్ 17(ప్రజా జ్యోతి):** మల్దకల్ మండలం పెద్దొడి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (టీవీవీయూ) ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నరసింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి మండల కోఆర్డినేటర్ టి.పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,2005 ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని, చట్టంలో ఉన్న అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స,నీడ వసతి (టెంట్లు),తాగునీరు,పనిముట్లు,వ్యక్తిగత జాబ్ కార్డులు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజువారీ కనీస వేతనాన్ని రూ.920కు పెంచాలని కోరారు. కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా టీవీవీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, యూనియన్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బయట ఉన్న బాలికలకు కేజీబీవీ ప్రవేశాల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలి:పీడీఎస్‌యూ



**ఐజ జూన్ 17(ప్రజా జ్యోతి):** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ) లో ప్రవేశాల సందర్భంగా మార్కుల ఆధారంగా కాకుండా గ్రామీణ పేద,అ నాథ, బడి బయట ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యత కల్పించాలని పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాష డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఐజ మండల విద్యాధికారి (ఎంఈఓ)కు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హాలింపాష మాట్లాడుతూ,కేజీబీవీలు ప్రధానంగా పేద,అనాథ,వెనుకబడిన వర్గాలకు చెందిన,విద్యకు దూరమైన బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రవేశాల ప్రక్రియలో మార్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిజంగా విద్య అవసరమైన పేద కుటుంబాల పిల్లలు, అనాథలు,బడి బయట ఉన్న బాలికలు అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యకు దూరంగా ఉన్న పిల్లలను తిరిగి విద్యావ్యవస్థలోకి తీసుకురావాలంటే కేజీబీవీ ప్రవేశాల్లో వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల కేజీబీవీ సీట్ల భర్తీలో గ్రామీణ పేద,అనాథ,బడి బయట ఉన్న బాలికలకు తొలి ప్రా ధాన్యత కల్పించి,వారికి విద్యా హక్కు అం దేలా ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాష,మునిస్వామి, జిలాని తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన రెండు ప్రైవేట్ స్కూల్ బస్సులు సీజ్

**ఐజ జూన్ 17(ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో ప్రైవేట్ పాఠశాల బస్సులపై ఆర్‌టీఏ అధికారులు బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్,విండో గ్రిల్స్,ఫైర్ సేఫ్టీ కిట్ వంటి భద్రతా ప్రమాణాలు లేకుండా విద్యార్థులను తరలిస్తున్న రెండు ప్రైవేట్ పాఠశాల బస్సులను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. సీజ్ చేసిన బస్సులను ఐజ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) రామ్‌చరణ్ తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నిర్వహించడంతో పాటు అర్హత కలిగిన డ్రైవర్లతోనే బస్సులు నడపాలని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్‌టీఏ సిబ్బంది గోవర్ధన్,రిషి,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## 30 పడకల ఆస్పత్రిలో ఎక్స్ రే ల్యాబ్ ప్రారంభం

- వైద్య సేవలపై మంత్రి జూపల్లి ఆరా





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే ల్యాబ్ ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ భాగాలను పరిశీలించి వైద్యులకు సరైన వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మంత్రి నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు తదితకుండా వైద్య సిబ్బంది బాధ్యతహితంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్స్ రే ల్యాబ్ అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించే అవకాశం కలగడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల భవిష్యత్తుకు విద్యే పునాది. ఎంఈవో రాజేందర్





**చిన్నంబావి, జూన్ 17 (ప్రజా జ్యోతి )** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల విద్యాశాఖాధికారి పీష్వా రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొప్పునూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయులు జి. మధు, రాఘవేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు ఖాజాభాను, మణెమ్మ, ఆయా లక్ష్మీతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ కళాభారతిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఐలమ్మ కళాభారతిని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కళాభారతి నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటికీ ప్రజలకు, కళాకారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గతంలో కళా ప్రదర్శన ప్రారంభానికి వచ్చిన సమయంలో టౌన్ హాల్ శిధిలావస్థలో ఉందని కళాకారులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి ఐలమ్మ కళాభారతి నిర్మాణం కోసం రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. కళాకారులు నాట్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని వసతులతో కళాభారతిని నిర్మించామని పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయిన ఈ భవనాన్ని ఇప్పటి వరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడానికి సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, ఐలమ్మ కళాభారతిని కళాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పట్టణంలోని టౌన్ హాల్ ప్రస్తుతం శిధిలావస్థలో ఉందని, దానిని తొలగించి ఆ స్థానంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్త భవనం నిర్మించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పర్యాటక శాఖ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, మంత్రి జూపల్లి కృష్ణారావు వాటిపై కూడా సమీక్ష నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, సీనియర్ నాయకులు నవకాంత్, ఈశ్వరయ్య, జహంగీర్, నరేందర్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల పుస్తకాలు, యూనిఫార్మ్స విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి

- -- డ్యాగ అనిల్ కుమార్ జిల్లా అధ్యక్షులు



**నాగర్ కర్నూల్ జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం ఎక్కడ అమలవుతుందని.. ప్రైవేటు పాఠశాలల పుస్తకాలు, యూనిఫార్మ్స విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి అని కోరుతూ, నేడు అచ్చంపేట ఎంఈఓ కి వినతి పత్రం అంజేసిన బీసీ విద్యార్థి సంఘం ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల పేరుతోనే పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి. మహోదయులకు, మా మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు ఇతర విద్యా సామగ్రిని పాఠశాల పేరుతోనే విక్రయిస్తూ, తల్లిదండ్రులను అక్కడే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తోంది. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతోంది.విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి, పాఠశాల పేరుతోనే పుస్తకాల విక్రయం నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధం. విద్యార్థుల భవిష్యత్తును అడ్డుపెట్టుకుని తల్లిదండ్రులను దోచుకోవడం అత్యంత ఖండనీయమైన విషయం. కావున సంబంధిత పాఠశాలపై వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పాఠశాల పేరుతో పుస్తకాల విక్రయం జరుగుతున్న విషయంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే గుర్తింపు రద్దు సహా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అదేవిధంగా కొన్ని పాఠశాలలో గ్రౌండ్ ఇతర మౌలిక వసతులు లేకుండానే నడుస్తున్న అచ్చంపేట ఎంఈఓ పట్టించుకున్న పాపం లేదని ఆయన తీవ్రంగా మడ్డిపడ్డారు

## విద్యుత్ సమస్యలకు చెక్

- గోపాల్ దీన్నే లో నూతన సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి ఈ ఉపకేంద్రం అందుబాటులోకి రావడంతో గోపాల్ దిన్నె రంగవరం గ్రామ ప్రజలకు విద్యుత్ అంతరాయం సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో మమేకమైన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కవిత మధుసూదన్ రెడ్డి

- లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ



**అడ్డాకుల, జూన్ 17 (ప్రజాజ్యోతి) :** దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని వర్నే గ్రామంలో బుధవారం గురుమోని శిరీష –చంద్రాయుడు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి తమ సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కవిత మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కవిత మధుసూదన్ రెడ్డి తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీహరి, సీనియర్ నాయకుడు గంగుల విజయ మోహన్ రెడ్డి, కురుమూర్తి స్వామి ఆలయ ధర్మకర్త మేఘనాథ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.